**ఓ కంట కనిపెట్టివుండాల్సిన బ. నే. వాళ్ళు ఎలా వుంటారో, వారి లీలలెలా వుంటాయో మచ్చుకొకటి గమనించండి.**

పాండీ బజారులో కాఫీపొడి కొట్టించుకుని బయటపడేసరికి సాయంత్రం నాలుగున్నరయింది. వదినా మంచి గాజులొచ్చినట్టున్నాయ్. చూద్దామా? అన్నది మధు. గాజులంటే దానికి తగని పిచ్చి. బజారుకంటూ బయల్దేరితే గాజుల కొట్లు ఎక్కి దిగకపోతే దానికి తోచదు. గాజుల బేహారీ రావోయ్ గాజుల బేహారీ' అంటూ ఎప్పటి పాటో కూనిరాగాలు తీస్తూ గాజులేరిస్తూ వుంది మధు. మా పనిపిల్లకు పూసలదండ తీసుకుందామని అటు తిరిగాను.

పక్కనే బస్టాపుంది. జనం తొక్కుకుంటూ, కుమ్ముకుంటూ బస్సు లెక్కుతున్నారు. పేంటు జేబులో చెయ్యి పెట్టుకుని ఒక కుర్రాడు నించున్నాడు. "అరె మధూ! అతనెవరో మన శివకుమార్‌లా వున్నాడుకదూ?" అని మధుకు చూపాను. కొన్న గాజుల్లో ఓటివి చూసుకుంటున్న మధు చటుక్కున తలెత్తింది. "అవునే! శివకుమార్ లాగేమిటి? సాక్షాత్ అతనే" – అంటూ "హల్లో" అని ఆ అబ్బాయిని పలకరించింది. ఆ అబ్బాయి. మా వైపొకసారి చూసి, ముఖం తిప్పేసుకుని చరచరా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

"అదేమిటి? పలకరిస్తే అట్లా వెళ్ళిపోతున్నాడు?" మధూ ఆశ్చర్యపోయింది. "ఆ అబ్బాయి కాదేమో. నువ్వు సరిగ్గా చూసుండవు" – సందేహంగా అన్నాను. "ఏంలేదు. తప్పకుండా అతనే" ఖచ్చితంగా అన్నది. "అతను మనల్ని చూళ్ళేదేమో" మరో సందేహం నాకు. "ఆఁ చూడకేం. బాగానే చూశాడు." "మరెందుకట్లా పలకరించినా మాట్లాడకుండా వెళ్ళిపోయాడో" మాకిద్దరికీ అర్థం కాలేదు. "పోనీలే ఎట్లాగూ ఆదివారం వస్తానన్నాడు



ఉచితము ! ఉచితము !

## తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను. ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు ఆయిదు రోజులలో మాన్పును. త్వరలో నే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక పీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు :

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అతుకుర కాలమంతు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

## మిమ్మల్ని కాపాడే సహచరుడు

క్రీడలు, సినిమాలు మరియు స్వసంరక్షణ కొరకు అత్యంత ఆధునికమైన ఆటోమేటిక్ పిస్టలు

(లైసెన్సు అవసరంలేదు)




వెల
303 మార్షల్ 50 గుళ్ళ పిస్టల్ రు. 55/-
202 మార్షల్ 50 గుళ్ళ పిస్టల్ రు. 45/-
101 మార్షల్ 50 గుళ్ళ పిస్టల్ రు. 35/-
లెదర్ కేసు మరియు 50 గుళ్ళు ఉచితం
అదనపు ప్రతి 100 కు రు. 5/-లు అదనం. పోస్టేజి, ప్యాకింగు రు. 5/-. రు. 5/- అడ్వాన్సు ఎమ్. ఓ. ద్వారా పంపి ఆర్డరు చేయండి.

GUN METAL (INDIA) (AJ),
Mahabeer Ganj, Aligarh (U. P.)

కద. కనుక్కుందాంలే" అన్నాడు.

గాజులు పెట్టిన అట్టపెట్టెల్ని చేతి సంచిలో జాగ్రత్తగా సర్దేసి, వెళ్ళి బస్సెక్కాం. సాయంకాలం కావటంతో బస్సు చాలా రద్దీగా వుంది. వెనక సీట్లో కాస్త చోటు దొరికితే సర్దుకుని కూల బడ్డాను. తన సంచీకూడా నాకిచ్చి నిలబడి పోయింది మధు. నేను ఆలోచనల్లోకి జారుకున్నాను.

ఒక రోజు పొద్దున మా ఆయన ఆఫీసుకు, మధు కాలేజికి వెళ్ళిపోయారు. తలుపు తట్టిన చప్పుడైతే మా పనిపిల్లను వెళ్ళి చూడమన్నాను. చూసొచ్చి ఎవరో కుర్రాడండి! అయ్యగార్ని చూడాలంటున్నాడండి. హాల్లోకి వెళ్ళాను.


ఎవరో అబ్బాయి వరండాలోనించున్నాడు. సన్నగా, పొట్టిగా, మాసిన చొక్కాతో, మాసికవేసి, సైజు పెద్దదైన పాంటుతో, సోడా బుడ్డీల్లాంటి కళ్ళద్దాలతో— "ఆతనికి పద్దెనిమిదేళ్ళుంటాయేమో. ఎవరబ్బాయ్ నువ్వు? ఏంపని?" అడిగాను.

నేను ఎమ్. ఎస్ సి. కెమిస్ట్రీ ఫస్టియరు చదువుతున్నానండీ. పరీక్ష ఫీజు కట్టటానికి డబ్బులేదండీ. ఇక్కడ కాలనీలో నలుగుర్నీ అడుగుతే యిరవై రూపాయల్దాకా దొరికినాయండీ. మా ప్రొఫెసరు గారు యాభై రూపాయలిస్తానన్నారు. ఇంకొక్క పది రూపాయలు తక్కువైనాయండీ. మీరేదైనా రెండో, మూడో ఇవ్వగలిగితే" గబగబా అనేసి, నీళ్ళు నముల్తూ తలొంచుకున్నాడు.

అతని చూపుల్లో ఆకలి, నిస్సహాయత నాకు జాలి పుట్టించింది. లోపలికి రా అన్నాను. తటపటాయించాడు. ఫర్వాలేదులే రా అని మళ్ళీ పిలిచాను. సందేహిస్తూనే లోపలికొచ్చి నే చూపించిన కుర్చీలో ఎక్కడ మురికి చేస్తానో అన్నట్లు అంచున కూచున్నాడు.

లోపలికెళ్ళి పొద్దున చేసిన ఉప్మా, కొద్దిగా అల్లంపచ్చడిని ఆకులో పెట్టి గ్లాసుతో మజ్జిగతెచ్చి అతని ముందు పెట్టాను. తేలు కుట్టినట్లు చివాల్నలేచి నిలబడి "ఇప్పుడిదేం వద్దండీ" అన్నాడు మొహమాటంగా "అదెంత కొంచెమేగద. తినేసెయ్ తీరిగ్గా మాట్లాడుకుందాం" అన్నాను. తిని ఆ మజ్జిగ తాగేక అతని కళ్ళల్లోకి ప్రాణం వచ్చింది. "ఇంక యిప్పుడు చెప్పు వింటాను" అన్నాను.

నా పేరు శివకుమారండీ. నాకు నాన్న లేడు. మా అమ్మ రెండిళ్ళలో వంట చేస్తుంది. రెండిళ్ళలో కలిపి వంద రూపా




యలిస్తారు. ఎప్పుడేనా అన్నం, మిగిలిన కూరలు కూడా ఇస్తారండీ. నేను పొద్దున ఐదున్నర నుంచి ఏడుదాకా పేపర్లమ్ముతానండి. ఏడు నుంచి ఎనిమిద్దాకా మా ఇంటి దగ్గరుండే ప్రెస్సులో ప్రూఫులు దిద్దుతాను. పనినిబట్టి నెలకు ముప్పైనుంచి యాభై రూపాయల్దాకా సంపాదించుకుంటానండీ" చెప్పటం ఆపి నా వైపు చూశాడు. నేనేం మాటాళ్ళేదు.

"కాలేజి అయ్యాక సాయంకాలాల్లో వారంలో మూడు రోజులు మా క్లాస్‌మేట్ ఒకబ్బాయికి అర్థంకాని పాఠాలు చెప్తానండి. అతను క్లాసులకు అంత రెగ్యులర్‌గా రాడులెండి. అట్లాగే యింకో అబ్బాయి కొంచెం బద్ధకస్తుడండీ. అతనికి నోట్సురాసి రికార్డులు వేసిపెట్తానండీ. వాళ్ళిద్దరూ గొప్పింటి పిల్లలు. వాళ్ళు నా కాలేజీ ఫీజు కట్టి, మధ్యాహ్నం కాంటీన్‌లో టిఫిన్ పెట్టిస్తారండీ. ఇప్పుడు పరీక్ష ఫీజు కట్టాలండీ–' దీనంగా అన్నాడు పాపం. ఎన్నెన్ని తిప్పలుపడి చదువుకుంటున్నాడో అనుకున్నాను.

'మరి నీకు మార్కులెట్లావస్తాయి' అని అడిగాను. 'దేవుని దయవల్ల మంచి మార్కులే వస్తాయండి. బి. ఎస్.సి. లో ఫస్ట్‌క్లాస్ వచ్చింది, అయితే బ్రాహ్మణునిగా పుట్టటంచేత స్కాలర్‌షిప్ రాలేదండీ'— నిట్టూర్చాడు.

అయ్యో పాపం తెలివితేటలగ్గాక కులాలకు స్కాలర్‌షిప్పులివ్వటం ఎంత దారుణం - మనస్సులోనే బాధపడ్డాను. నా మొహంలో ఏ భావం వ్యక్తం చేశానో,

తన మాటలు నమ్మలేదనుకున్నాడేమో "మీరు కావాలంటే నన్నుగూర్చి మా ప్రొఫెసర్నిగానీ, ప్రిన్సిపాల్నిగానీ కనుక్కోండి" – అన్నాడు.

నేను లోపలికెళ్ళి పది రూపాయలు పట్టుకొచ్చి అతని చేతిలో పెట్టాను, ఆశ్చర్యంగా. నమ్మలేనట్లు చూశాడు. "ఇందఇప్పటికివి తీసుకో ఆదివారం వచ్చి మా ఆయన్ని కలుసుకో. శాశ్వతంగా నీకేదేనా సహాయం అందేట్లు ప్రయత్నిస్తాను" అన్నాను. అతని ముఖంలో సంతోషం పొంగటం గమనించాను.

తప్పకుండా అదివారం వస్తానండీ. మీ మేలు జన్మలో మరిచిపోలేనండీ. చాలా థేంక్సండీ– అని లేచి చేతిలో వున్న నోటు పుస్తకంలో ఒక కాగితాన్ని పర్రున చింపి, అందులో ఏదో రాసి నా చేతికిచ్చాడు. అందులో అతని కాలేజి అడ్రసు, దాని పక్కనే మరో అడ్రసు కూడా వుంది. శివకుమార్, కేరాఫ్ వంటసుబ్బమ్మ. త్యాగరాయ నగర్" అని వుంది. అది మా యింటి అడ్రసండీ. మరి మళ్ళీ ఆదివారం కలుస్తానండీ నమస్కారమండి" వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం కాసేపు నడుం వాల్చినప్పుడు అతన్ని గూర్చి ఆలోచించాను. పాపం! ఎన్ని కష్టాలుపడి చదువుకుంటున్నాడో. మాకు పిల్లల్లేరు. మా మధు నా చిట్టిమరదలు దానికి పెళ్ళంటే చికాకు అందుకే బాగా చదువుకుని కాలేజీలో పని చేస్తూ మాతోనే వుంది. ముచ్చటగా మేం ముగ్గురమే. ఏ బాదరబందీ లేకుండా హాయిగా వున్నాం. పోనీ ఈ అబ్బాయి చదువుకయ్యే ఖర్చు భరిస్తే ఏం పోయింది? ఒక్క ఏడాది సహాయం చేస్తే ఏ చీకూ చింతా లేకుండా చదివి పాసయ్యాడంటే, ఉద్యోగం చేసుకుంటాడు. ఈ మాటే మధూకు, మా వారికి చెప్పి ఒప్పించాలని ఒక నిర్ణయానికొచ్చాను.

సాయంకాలం వాళ్ళతో చెప్పాను. "అయ్యో పాపం!" అని యిద్దరూ ముందు జాలితో అనేసినా "అయితే యిలాంటి వాళ్ళలో చాలామంది మోసగాళ్ళుంటారు వదినా! ఇలాంటిదేదో ఒక కన్నీటి కథ అల్లేసి, వాళ్ళేడ్చి మనల్నేడిపించి చేతికందిందే లాభంగా సినిమాలకూ, సిగరెట్లకూ తగిలేసేవాళ్ళు చాలామంది" అన్నది మధూ.

"అవునవును. యిట్లా కట్టుకథల్తో మోసంచేసి చివరకు యింట్లో దూరి యిల్లంతా దోచుకునేవాళ్ళుంటారు." ఆయనకూడా మధు మాటల్నే సమర్థించారు. నేను చిన్నబుచ్చుకుంటా ననుకున్నారేమో "పోనీలే ఈ కుర్రాడు కాలేజీలో చదువుకుంటున్నాడన్నావుకద. నిజానిజాలు కనుక్కోటం ఏమంత కష్టం కాదు. అలాగే సహాయం చేయొచ్చులే" అన్నారు.

ఆదివారం ఆ కుర్రాడు రాలేదు. ఆ విషయం నాకు గుర్తున్నా, మా మధుకు, ఆయనకు జ్ఞాపకం లేనందుకు నాకు ఆనందంగా వుంది. గుర్తొస్తే నన్నాక ఆట పట్టించేవాళ్ళే.

ఆ రోజు మధూ కాలేజీకి మధ్యాహ్నం సెలవు. ఇంట్లోనే వుంది. ఆలిండియా రేడియో వాళ్ళ మహిళామండలి కార్య



# తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

## తెల్ల వెంట్రుకలుండవు


పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లనిగా మార్చి. అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. దర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (A.P.)
P. O. Katri Sarai (Gaya)



# నూతన కల్పన
## హోమ్ సినిమా ప్రొజెక్టర్

మీ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సినిమాహాలులోవలె మీ ఇంటివద్దే తెరపై కదిలే, నటించే, డాన్సు చేసే రంగుల చిత్రములను చూసి ఆనందించవచ్చును. (ఇందులో 35 మి.మి. ఫిల్ము వాడబడుతుంది) విద్యుచ్ఛక్తి బల్బు లేక



టార్చి బేటరీతో నడుపవచ్చును. 50 అ. ఫిల్ము మరియు ఉపయోగవిధములు తెలిపే చిన్న పుస్తకం ఉచితం. తక్కువ సైజు విలువ రు. 40/-లు మరియు పోస్టేజి రు. 10/- అదనం. రిఫైన్ స్క్రీన్ రు. 5/- అదనపు ఫిల్ము అడుగు ఒక్కంటికి 25 పైసలు.

JANATA TRADING Co (WAJ)
ALIGARH-35.


క్రమం రికార్డింగ్‌కు వెళ్ళి నేను ఇంటికొచ్చేటప్పటికి సాయంత్రం ఐదయింది. శివకుమార్ వచ్చి వెళ్ళాడని మధూ చెప్పింది. "ఏమన్నాడు?" ఆత్రుతతో అడిగాను. ఆదివారం ఏదో స్పెషల్ క్లాసుండినందున రాలేకపోయాడట. కూచోబెట్టి మాట్లాడించాను. ఐ.ఏ.యస్.కు కట్టాలనుకుంటున్నాడట. జీవితంపట్ల చాలా పెద్ద ఆశలే పెట్టుకున్నట్టున్నాడు. ఏవో క్లాసు మార్కుల లిస్టులు చూపించాడు. అన్నీ ఫస్ట్ క్లాసుమార్కులే వదినా! తెలివిగలవాడిలాగే వున్నాడు. చేస్తే యిలాంటి వాళ్ళకు సహాయంచెయ్యాలిగానీ ఒక్కోసారిమనకు తెలియకనే అపాత్రదానం చేసేస్తుంటాం. పాపం! ఎన్నో తంటాలుపడి చదువుకుంటున్నాడు. మా పిల్లలు కాంపోజిషన్లకు కొంచెం కొంచెం వాడేసి తీసుకోకుండా వుంచేసిన నోటు పుస్తకాలు చాలా వున్నాయి. అందులోవి ఒక పది పుస్తకాలు యిచ్చి వాడుకోమన్నాను" - అన్నది మధు.

"పోనీలే తల్లీ! పుణ్యం వస్తుందిలే. అన్ని దానల్లోకీ విద్యాదానం గొప్పదంటారు." - అన్నా సంతోషంగా.

"ఆ! వూరికెనే ఎవళ్ళకంటే వాళ్ళకు చేస్తానేంటి? అంతేకాదు వదినోయ్, ఇది వింటే నువ్వు మూర్ఛపోతావు." - నవ్వుతూ అంది మధు. "ఏమిటేమిటే?" - కుతూహలం పట్టలేకపోయాను.

"ఫైనలియర్లో చదువుకయ్యే ఖర్చంతా నే పెట్టుకుంటా నన్నా తెలుసా?"

నిజంగానే ఆశ్చర్యంతో నాకు మూర్ఛ వచ్చినంత పనైంది. మా మధు నాలాంటిది కాదు. మహ తెలివిగలది. ఓ పట్టాన మనుషుల్ని నమ్మదు. ప్రశ్నలవర్షం కురిపించి నిజాన్ని కక్కించెయ్య గలదు. శివకుమార్ నిజాయితీమీద నాకూ నమ్మకం కుదిరింది.

"అయితే వదినా! ఒక్కమాట మాత్రం ఖచ్చితంగా చెప్పాడు. వాళ్ళ ప్రిన్సిపాల్ దగ్గర్నుంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్ తెమ్మన్నాను." మధు తెలివితేటల్ని మనసులోనే అభినందించాను. ఈ విషయం నాకు తోచిచావలేదుకదా.

"దానికతనేమన్నాడో తెలుసా వదినా- తప్పకుండా తెస్తానండీ. మీ సందేహం నాకు తెలుసండీ. ఈ రోజుల్లో ఎవర్నీ గబుక్కున నమ్మలేము. నమ్మించి మోసం చేసేవాళ్ళు చాలామంది వుంటారు. అంచేత నేను సర్టిఫికెట్టు పట్టుకొచ్చాక చూసింతర్వాతే మీరు సహాయం చెయ్యండి అన్నాడొదినా. అతను చెప్పేదంతా నిజంలాగానే వుంది పాపం. అన్నది మధు.

మూణ్ణెల్లు గడిచాయి. మళ్ళీ శివకుమార్




కన్పించనేలేదు. రెండుమూడుసార్లు ఏమయ్యాడబ్బా అని అనుకున్నాం.

ఒకరోజు పొద్దున అందరిళ్ళలోలాగే మేమూ హడావిడిగా వున్నాం. మధూ కాలేజికీ, ఆయన ఆఫీసుకు బయల్దేరుతుండగా శివకుమార్ వచ్చాడు. మా ఆయనకు పరిచయం చేశాను. "హలో! కూచోవోయ్ ఫర్వాలేదు. సెలవు రోజున రాకూడదూ! తిరిగ్గా మాట్లాడుకోవచ్చు. సారీ! నాకిప్పుడు టైమవుతోంది. మళ్ళీ కలుసుకుందాం" అంటూ వెళ్ళి కార్లో కూచున్నారు.

మధూ తయారై హాల్లోకి వచ్చి అతన్ని చూసి "ఏంటోయ్ చాలా కాలానికి కన్పించావు. పరీక్ష పాసయ్యావా?" అని అడిగింది. "మీ దయవల్ల మంచి మార్కుల్తో పాసయ్యానండి" అని చేతులు నులుముకున్నాడు. "సరేలే కూచో. మా వదినతో మాట్లాడివెళ్ళు. నాకు కాలేజికి టైమవుతోంది" అనేసి, "వదినా ఒక నిముషం వస్తావా?" అని నన్ను వంటింట్లోకి తీసికెళ్ళింది. "వదినా యిదిగో వంద రూపాయలు. సర్టిఫికెట్టూ, ఫస్టియర్ మార్కులు తెచ్చాడేమో కనుక్కొని, డబ్బవసరమేమో కనుక్కొని యిదివ్వు-నే వస్తా" నంటూ వెళ్ళి కారెక్కింది. వాళ్ళిద్దర్నీ సాగనంపి గేటు వేసుకుని లోపలికొచ్చాడు.

శివకుమార్ అలాగే హాల్లో నిలబడ్డాడు.

## కురుల వల

నీ కురులతోడ వలను పన్నితివి నీవు.
అందు వలపుల గింజలు చిందినావు
నా మనస్సను పిచ్చుక నడచివచ్చి
వలపు గింజలు తినగోరి వల్లను చిక్కె.

ఫార్సీ మూలం :
హాఫిజ్ షిరాసీ

అనువాదం :
డాక్టర్ దాశరథి

"కూచో చాలరోజులైందే కనబడి. పరీక్షలు బాగారాశావా?అని అడిగాను.

అవునండి మా అమ్మకు ఒంట్లో బాగాలేదండీ-అందుకే ఇటుకేసి రాలేదు. క్షమించండి. మీ దయవల్ల పరీక్షలు బాగా రాశానండీ. అన్నిట్లోనూ ఫస్టు క్లాస్ మార్కులొచ్చాయి. మీకు చూపించాలని తెచ్చానండీ" చేతిలోవున్న నోటుపుస్తకాన్ని తడుముకున్నాడు.


"మధ్యలో మా దయేముందయ్యా? కష్టపడి చదివావు, పాసయ్యావు" అన్నాను. "చదివినంత మాత్రాన ఎట్లా చాలుతుందండీ? పరీక్ష ఫీజు కట్టలేకపోతే అంతా వృధానే కదండీ? వినయంగా అన్నాడు. క్షణం మౌనంగావుండి అడగలేక అడుగుతున్నట్లు ఈ నెల కాలేజీ ఫీజు కట్టాలండీ. ఒక్క నలభై రూపాయలు తక్కువయ్యాయండీ। - అంటూ నసిగాడు.

"ఆయన్నొచ్చి కలుసుకోమంటే వచ్చావుకాదు. అంతా మేమే యిచ్చేట్లు యేర్పాటు చేస్తామన్నాంగద।"- అన్నాను.

నిజమేనండీ. అమ్మాయిగారు కూడా అట్లాగే చెప్పారండీ. అయితే రాలేకపోయానండీ ఆ తర్వాత నేనే ఆలోచించుకున్నానండీ. మీరు సహాయం చేస్తానన్నంత మాత్రాన పూర్తిగా మీమీద నా బరువు మోపేసి మిమ్మల్ని యిబ్బంది పెట్టటం న్యాయం కాదనిపించిందండీ. అందుకని మామూలుగా నాకు సహాయం చేసేవాళ్ళు యిస్తే వద్దనకుండా పుచ్చుకున్నాను. మిగిలింది మీ దగ్గర అడుగుదామనుకున్నానండీ" చెప్పేసి తల వంచుకున్నాడు. అతని నిజాయితీకి నాకెంతో ముచ్చటేసింది.

"వచ్చినంతవరకు పూడలాక్కునే వాళ్ళేగానీ యిలాంటి వాళ్ల కూడా ఈ కాలంలో వుంటారా? మామూలువాళ్ళ దగ్గర పుచ్చుకుని। మళ్ళీ ఫీజుమొత్తం మా దగ్గర వసూలు చేస్తేమాత్రం ఎవరు చెపొచ్చారు? ఇలాంటి వాణ్ణి పట్టుకుని నీ సర్టిఫికెట్టు ఎక్కడ? అని నిలదీయాలంటే చిన్నతనమనిపించింది. కానీ అడక్కుండా యిచ్చేశానంటే నా మొగుడూ, నా అర్ధమొగుడూ కలిసి నన్ను పీక్కుతినేస్తారు.

అందుకని డబ్బు తేవడానికన్నట్లు లోపలికెళ్ళబోతూ, యాధాలాపంగా అడుగుతున్నట్లు మీ ప్రిన్సిపాల్‌గారి దగ్గర్నుంచి సర్టిఫికెట్టు తెచ్చావా? అని అడుగుతూ అతని మొహంలోకి చూశ్నేక, జవాబు కోసం కూడా ఆగకుండా లోపలికెళ్ళిపోయాను. తెచ్చానండీ అతని సమాధానం వెనకనుంచి విన్పించింది. అమ్మయ్య అని



తేలిగ్గా వూపిరి పీల్చుకుని యాభై రూపాయలు లెక్కపెట్టి చేత్తో పట్టుకుని బయటికొచ్చాను.

హాల్లోకి అడుగు పెట్టేసరికి ఆ కుర్రాడు దేన్నో వెతుకుతున్నాడు. కుర్చీ కిందికి వొంగాడు లేచాడు. కుషన్ తీసి దులిపాడు. కుర్చీ వెనక్కి తొంగి చూశాడు. చేతిలోని పుస్తకం పేజీలు తిరగేశాడు. జేబులు తడుముకున్నాడు. మళ్ళీ నేలమీద పడుకుని సోఫా అడుగున చూశాడు. గుమ్మంలో నిలబడి అతన్నే గమనిస్తున్న నేను "ఏంటబ్బాయ్. ఏదేనా పోగొట్టుకున్నావా?" అని అడిగాను. ఒక్క నిముషం వుండండి. యిప్పుడే "వచ్చేస్తాను" అంటూ గబగబా అడుగులేస్తూ, గేటుదాకా నేలచూపులు చూస్తూ వెళ్ళి బిక్కమొహంతో మళ్ళీ వెనక్కొచ్చాడు. "ఏమైందని" మళ్ళీ అడిగాను.


"అదేనండీ నా ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టూ, మార్కుల షీట్లూ మీకు చూపించాలని ఈ పుస్తకంలో పెట్టుకుని తెచ్చానండీ. ఇప్పుడవి కన్పించటంలేదండీ" – దిగాలుగా అన్నాడు. "నిదానంగా పుస్తకంలో చూడూ" – అనలేక అన్నాను. మళ్ళీ ఒకసారి పేజీలు తిప్పి ఉహుఁ కన్పించటం లేదండీ. బస్సులో జారిపోయిందేమో నేను గమనించలేదండీ. మిమ్మల్ని మోసం చెయ్యాలని లేదండీ. కావాలంటే మా కాలేజికి ఫోన్‌చేసి ప్రిన్సిపాల్‌గారిని కనుక్కోండి"-కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు.

నాకు భలే జాలేసింది. పోనీలే ఈ సారి వచ్చినపుడు చూపిద్దువుగానీ ఇంద. ఈ యాభై రూపాయలు తీసుకో. నలభై జీతానికి పెట్టుకుని, పది రూపాయలు చేతి ఖర్చుకు వాడుకో-" డబ్బిచ్చేశాను.

"చాలా చాలా థేంక్సండీ నా పొరపాటుకు క్షమించాలి మళ్ళీ ఆదివారం సర్టిఫికెట్లతో సహా వచ్చి నా మాట నిలబెట్టుకుంటానండీ" ఒక పెద్ద నమస్కారం పెట్టేసి బయటకెళ్ళిపోయాడు.

సాయంకాలం జరిగిందంతా మధుకు, మా వారికి చెప్పాను. పోనీలే నేనే కాలేజీకి ఫోన్‌చేసి కనుక్కుంటా అన్నారు మా ఆయన. చేశారో లేదో మళ్ళీ నేను కనుక్కోలేదు. ఈ రోజు పాండీ బజార్లో అతనెందుకట్లా ముఖం చాటు చేసుకున్నాడో నా చూపు అంత బాగాలేదు. ఈ మధూ సరిగ్గా చూసిందో లేదో అతడౌనోకాదో?

"సాంథోమ్, సాంథోమ్।యారు? ఎరంగుంగో" కండక్టరు అరిచాడు. "వదినా దిగుమరి" అన్న మధూమాటల్తో వులిక్కిపడి లేచి. గబుక్కున బస్సు దిగేశాను. ఇంటికొచ్చే సరికి మా ఆయనా వచ్చారు. నాచేతిలో కాఫీపొట్లం చూసి "ఓహో ఫ్రెష్‌గా కొట్టించుకొచ్చావా? అయితే నాకు ఈ రోజు రెండు స్ట్రాంగు కాఫీలు శాంక్షన్ చెయ్యావోయ్." అన్నారు. కొత్తగా కాఫీపొడి కొట్టించుకొచ్చిన రోజు ఆయన రెండు కాఫీలు ఒక్కసారి తాగేస్తారు. గబగబా వంటింట్లో దూరాను.



"నవ్వుతూ బ్రతకాలి" లో రావి కొండలరావు, కాంచన, రంగనాథ్

తెర్లే నీళ్ళ ఫిల్టర్‌లోకి పోసి, మూత పెట్టి ముఖానికి కొట్టిన ఆవిరిని కొంగుతో తుడుచుకుంటూ వుంటే వాళ్ళిద్దరు కూడా లోపలికొచ్చారు. గాజుల పొట్లాలు తక్కిన సామానూ ఒకటొకటే విప్పి వాళ్ళన్నకు చూపిస్తోంది మధు.

ఉన్నట్లుండి "అన్నాయ్ పాండీబజార్లో శివకుమార్ కన్పించాడు తెలుసా?" మధు మాట పూర్తిచేసే లోపున ఆయన గట్టిగా గొంతు ఇంత చేసుకుని కనిపించాడూ? కాళ్ళిరగ్గొట్టాల్సింది" అన్నారు. నేనూ, మధూ ఆశ్చర్యంగా ఆయనవైపు చూశాం.

"మీకు చెప్పటం మరిచే పొయ్యాను. సోమవారం అతనికి యాభై రూపాయలిచ్చానని, అతను సర్టిఫికెట్లు పోగొట్టుకుని వచ్చాడన్నావుకదా? నిజానికెలాంటివాడో కనుక్కుందామని మంగళవారం లంచ్ అవర్లో వాళ్ళ కాలేజికి ఫోన్‌చేశాను నేనెవరోచెప్పి, యితన్నిగురించి చెప్పాక వాళ్ళ ప్రిన్సిపాల్ వివరాలు కనుక్కొని గంటలో ఫోన్‌చేస్తానన్నారు. గంట లోపల్నే మళ్ళీ ఫోన్ చేశారు. అలాంటి వాళ్ళు యమ్, యస్‌సి. కెమిస్ట్రీలోనేకాదు. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులో దేన్లోనూ లేరట. మీలాంటి వాళ్ళు మోసపోవటమేమిటి సార్? ఇకమీదటైనా జాగర్తగా వుండండి."అని హెచ్చరించారు తెలుసా?- ఆయన ముఖంలోకి చూడ్డానికి భయమేసింది.... ఎంత మోసం?

మా మొహాల్లో ఎంతటి దైన్యం, అవమానం -ప్పించాయో। "జరిగిందేదో జరిగిపోయింద. ఇంకా నయం. టర్మ్ ఫీజంతా మనదగ్గర్నుంచి వూడలేదు. మొత్తం అరవై రూపాయల్తో పీడావదిలింది. ఇప్పటికైనా అసలు విషయం తెలిసింది. ఇంక మీదటైనా జాగర్తగా వుందాం" – ఓదార్పుగా అన్నారు.

అందుకేనేమో ఈ రోజలా మొహం చాటు చేశాడు. అయినా అలాంటి మనిషే లేనప్పుడు కాలేజిలో ఎంక్వయర్ చేసినట్లు అతనికి ఎలా తెలిసింది? మారుపేరుతో ఇతనెవరో చలామణీ అవుతున్నట్లా? అన్నీ జవాబు దొరకని ప్రశ్నలే అయ్యాయి. ఎక్కడో మూల "ఆదివారం వచ్చి ఇదంతా తప్పని నిరూపిస్తే ఎంత బావుంటుంది" అన్న ఆశ. ఇదంతా నాటకమే అంటే నమ్మశక్యం కాలేదు.

ఆదివారం వచ్చింది వెళ్ళింది.అలాంటివి ఎన్నో ఆదివారాలు వచ్చి వెళ్ళాయి. కానీ శివకుమార్- వురఫ్ బ.నే.వా. (బతకనేర్చినవాడు) జాడమాత్రం లేదు. ★